RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి157 పేజీలు 04శనివారం22నవంబర్2025



## యాంటీబయాటిక్స్ అతిగా వాడొద్దు..

మన సాక్షి గొంతుక డెస్క్ యాంటీబయాటిక్స్‌ను విచ్చలవిడిగా వాడితే పెను ముప్పు తప్పదని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజీ) తన తాజా అధ్యయనంలో హెచ్చరించింది. దేశంలో ప్రతి 10 మందిలో ఎనిమిది మంది యాంటీబయాటిక్ రెసిస్టెంట్ (ఏఎంఆర్) బ్యాక్టీరియాతో బాధ పడుతున్నారని తెలిపింది. దేశంలో 83 శాతం మందిలో మందులకు లొంగని బ్యాక్టీరియాను గుర్తించినట్టు పేర్కొంది. యాంటీబయాటిక్స్‌ను డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకున్నా.. విచ్చలవిడిగా వాడటంతోపాటు ఆహార ఉత్పత్తుల్లో సైతం యథేచ్ఛగా వినియోగించడంతో మన శరీరంలో మందులకు లొంగని బాక్టీరియా పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేసింది.



## లక్షల కోట్ల విలువైన భూ కుంభకోణం..!

మన సాక్షి గొంతుక డెస్క్ 9300 ఎకరాలు, దాదాపు 4 నుంచి 5 లక్షల కోట్ల విలువైన భూకుంభకోణానికి తెరలేపిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఒకటి కాదు రెండు కాదు హైదరాబాద్‌లో చాలా పెద్ద ఎత్తున మన దగ్గర పారిశ్రామిక వాడలు ఉన్నాయని..ఆయా యాజమాన్యాలతో రేవంత్‌రెడ్డి బంధువులు, తమ్ముళ్లు, ఆయన వెంట ఉండే ముఠా ఒప్పందాలు కుదుర్చుకొని రిజిస్ట్రేషన్ విలువలో కేవలం 30 శాతం కట్టి ఆ భూములను కొల్లగొట్టాలని చూస్తున్నారన్నారుభూములను వేలం వేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది కదా అని ప్రశ్నించారు. దీనిపై చట్టపరంగా కూడా వెళ్తామని, ఈ భూములను రెగ్యులరైజ్ చేస్తే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని ఆయన హెచ్చరించారు.

## భారీగా ఐపీఎస్‌ల బదిలీలు



మన సాక్షి గొంతుక డెస్క్ మొత్తం 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. ఏడీజీ పర్సనల్ గా దేవేంద్ర సింగ్ చౌహాన్ బదిలీ అయ్యారు. అలాగే.. సీఐడీ డీఐజీగా పరిమిళా నూతన్ బదిలీ అయ్యారు. రాచకొండ క్రైమ్స్ డీసీపీగా గుణశేఖర్ బదిలీ అయ్యారు.టీజీ ట్రాన్స్ కో ఎస్పీగా శ్రీనివాస్, రాచకొండ క్రైమ్స్ డీసీపీగా గుణ శేఖర్, పోలీస్ అకాడమి డిప్యూటీ డైరెక్టర్ గా ఎమ్. చేతన, మల్కాజ్ గిరి డీసీపీగా శ్రీధర్, నాగర కర్నూల్ ఎస్పీగా సంగ్రమ్ సింగ్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మెహరా, నార్కోటిక్స్ ఎస్పీగా పద్మ, మహేశ్వరం డీసీపీగా నారాయణ రెడ్డి, టాస్క్ ఫోర్స్ డీసీపీగా వైభవ్ గైక్వాడ్, ములుగు ఎస్పీగా సుధీర్, భూపాలపల్లి ఎస్పీగా సంకేత్, .. తదితరులు ఉన్నారు.

## పగలే చుక్కలు కనిపిస్తున్నాయా కేటీఆర్.



మన సాక్షి గొంతుక డెస్క్ పదేళ్లు మంత్రిగా అనుభవం ఉన్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇలా మాట్లాడటం విడ్డూరంగా ఉందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తమ కేబినెట్ తీసుకున్న నిర్ణయాలపై కెటిఆర్ ఆరోపణలు చేశారని అన్నారు.ఆధారాలు ఉంటేనే కెటిఆర్ మాట్లాడాలని సూచించారు. కెటిఆర్ కొంతమంది పేర్లు చెప్పారని, వారు ప్రభుత్వంలో లేరని అన్నారు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటామని, జూబ్లీహిల్స్ ఓటమి తర్వాత బిఆర్ఎస్ కు చుక్కలు కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. పెట్టుబడులు రావాలని, రాయితీలు కూడిన పాలసీలు తీసుకుంటామని హామి ఇచ్చారు

## పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్

మన సాక్షి గొంతుక డెస్క్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ.. పెట్టుబడులకు స్వర్గధామం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ప్రజాప్రభుత్వం 2047 నాటికి రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో ముందుకు వెళుతోందని తెలిపారు.



## స్కాలర్‌షిప్ బకాయిలు విడుదలకు గ్రీన్ సిగ్నల్



మన సాక్షి గొంతుక డెస్క్ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ రూ.161 కోట్ల నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వ చర్యతో డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ ఇలా మొత్తం 2,813 కాలేజీలు ఈ నిధులతో లాభం పొందనున్నాయి. ప్రజాభవన్‌లో గురువారం సాయంత్రం జరిగిన సమీక్షా సమావేశంలో విద్యా, ఆర్థిక శాఖల అధికారులు పెండింగ్ మొత్తాలను ఖరారు చేశారు.




### రామానాయుడు అన్నపూర్ణ స్టూడియోలకు

## జిహెచ్ఎంసి నోటీసులు...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 21 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ నగరంలో వేరుగాంచిన రామానాయుడు అన్నపూర్ణ స్టూడియో లకు జిహెచ్ఎంసి శుక్రవారం నోటీసులు ఇచ్చింది. ఈ రెండు స్టూడియోలు వారు వినియోగిస్తున్న స్థలాన్ని తక్కువగా చూపుతూ ట్రేడ్ లైసెన్సులు పొందినట్లు జిహెచ్ఎంసి అధికారులు గుర్తించారు దీంతో పూర్తిస్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలని జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు ఇచ్చినట్లు తెలియజేశారు. పూర్తిస్థాయిలో చెల్లించాలని లేదంటే ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తామని జిహెచ్ఎంసి అధికారులు నోటీసులో పేర్కొన్నారు.



## ఈ ఫార్ములా ఈ రేసు లో

### ఎలాంటి అక్రమాలు జరగలేదు..

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 21 హైదరాబాద్ ఫార్ములా-ఈ నిర్వహణలో ఎలాంటి అవినీతి జరగలేదు అని తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జి విజయకుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ సంస్థకు ఇచ్చిన డబ్బు అత్యంత పారదర్శకంగా ఆన్లైన్ బ్యాంక్ ట్రాన్స్ఫర్ చేసాక ఇంక అవినీతికి తావెక్కడిది అని ఆయన అన్నారు.ఒక వేళ ఎలక్టోరల్ బాండ్స్ అంశాన్ని కనుక రేవంత్ సర్కార్ అవినీతి కింద చూపించదల్చుకుంటే అందరికంటే ఎక్కువ ఎలక్టోరల్ బాండ్స్ పొందినందుకు ఆయన బిగ్ బాస్ మోడీని, స్మాల్ బాస్ రాహుల్ గాంధీని ఇద్దరినీ అరెస్ట్ చేయాల్సి ఉంటుంది అని ఆయన ఎద్దేవ చేశారు.ఈ కేసును ఎంత లాగితే కాంగ్రెస్‌కు అంత నష్టంఇంకేదైనా ఇంపార్టెంట్ అంశాన్ని కనుమరుగు చేయడం కోసమోమీడియాలో ఫార్ములా-ఈ అంటూ హడావిడి చేయడంజనాలని ఏమార్చడంరేవంత్‌కు అలవాటైన స్క్రిప్ట్మీరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన తెలంగాణ ప్రజల మనసును గెలవలేరూ కానీ మీరు చెప్పిన 6 గ్యారంటీలు 420 హామీలు నెరవేర్చడం చేతగాక బీఆర్ఎస్ నాయకుల మీద నిందలు వేయడం కరెక్ట్ కాదని ఆనందం పొందడమే తప్ప నువ్వు చేసేది ఏమీ లేదు అని ఈ విజయ్ కుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు.

### గోవర్ధన్ రెడ్డి దంపతులను మర్యాదపూర్వంకంగా

## కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గులగోవర్ధన్ రెడ్డి మరియు వారి సతీమణి రాజుపాలెం మాజీ ఎంపీటీసీ మరియు వెంకటాపురం మాజీ సర్పంచ్ ఆయన బొగ్గుల లక్ష్మీ దంపతులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు మరియు ఎర్రుపాలెం మండల క్రిమిష్టు అండ్ డ్రగ్గిస్ట్ మండల అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు మేకల రమేష్, రాజుపాలెం సొసైటీ డైరెక్టర్ బూసుపల్లి వెంకటరెడ్డి మరియు గ్రామ సోషల్ మీడియా గ్రామ అధ్యక్షులు బూసుపల్లి జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### హైదరాబాద్ నగర వ్యాప్తంగా అక్రమ నీటి కనెక్షన్ల పై

## అధికారుల దాడులు..

**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 21 హైదరాబాద్ నగర వ్యాప్తంగా అక్రమ నీటి నల్ల కనెక్షన్ పై జిహెచ్ఎంసి మరియు వాటర్ బోర్డు అధికారులు దాడులు కొనసాగిస్తున్నారు. గత రెండు రోజులుగా అనేక ప్రాంతాల్లో దాదాపుగా 55 అక్రమ కనెక్షన్లు ఉన్నట్లు వారు గుర్తించి ఆ వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు జిహెచ్ఎంసి అధికారులు తెలిపారు. ఇంకా ఎక్కడైనా అక్రమ కనెక్షన్ గుర్తించిన డొమెస్టిక్ కనెక్షన్లు తీసుకున్న కమర్షియల్ అవసరాలకు వినియోగిస్తే ప్రభుత్వ అధికారిక నంబర్ 99899 98100 ఫోన్ ద్వారా మా దృష్టికి తీసుకురావాలని జిహెచ్ఎంసి అధికారులు తెలియజేశారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ ది నూరేళ్ల చరిత్ర

### డిసెంబరు 26 కు ఖమ్మం కు లక్షలాదిగా తరలిరండి

### సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ధనుంజయ నాయుడు పిలుపు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్** మన సాక్షి గొంతుక నవంబర్ 21 హైదరాబాద్ భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే చారిత్రక బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం నేరేడుచర్లలో వివిధ మండలాల సిపిఐ కార్యదర్శులు జిల్లాస్థాయి ప్రజాసంఘాల బాధ్యుల తో కలసి ఆయన మాట్లాడుతూ.ఎక్కడ సమస్య ఉంటే అక్కడికి సిపిఐ పార్టీ వెళ్లి ఆ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కలబడి, నిలబడి పోరాటం చేస్తుందని ఆ పోరాట చరిత్ర పునాది గానే గత వందేళ్లు గా అధికారంలోకి రాకపోయినా దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించి ఉన్న ఏకైక వామపక్ష పార్టీ సిపిఐ అని, కార్మిక కర్షక విద్యార్థి యువజన రైతు మహిళ ప్రజా సంఘాలను నిర్మించి వారి హక్కులకై నినదించి రాజీలేని పోరాటాలు కొనసాగించి ఈ శతాబ్దంలో ఎన్నో పోరాటాలు ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్తతర్పణంతో ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సిపిఐ పార్టీ శతవార్షికోత్సవాల ముగింపుకు ప్రపంచంలోని 40 దేశాల్లోని ప్రతినిధులు హాజరవుతున్నారని దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్యకర్తలు ఈ బహిరంగ సభకు తరలివస్తున్నారని అందువల్ల ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఇంటికో మనిషి వీధికో బండి బయటకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పాలక వీదు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ల జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రెమిడాల రాజు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఉప్పతల కోటమ్మ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమరాజు వెంకట్, బెల్లంకొండ గోవిందు గౌడ్ తిప్పన రామ్ రెడ్డి కొండ అంజయ్య ఎస్.కె మధార్, బొల్లం అశోక్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





### గుంతల మయముగా మారినా

## సురెపల్లి హాలియా రోడ్డు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి నాగార్జున సాగర్ నియోజక వర్గం**అనుముల మండలం న్యూస్: సూరెపల్లి,నుండి హాలియావెళ్లే రోడ్డు నిత్యం వాహనాలు తిరుగడంవలన రోడ్ మీద ఉన్నా డంబార్ రోడంత కొట్టుకపోవడం వలన స్కూల్ పిల్లలకు కూలి పనులకు వెళ్లే వారికి గర్భిణీ స్త్రీలు హాస్పిటల్ కి వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా మారింది.ఎమ్మెల్యే వెంటనే స్పందించి రోడ్డును ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా మారినటువంటి సూరె పల్లి నుండి హాలియా వరకు ఉన్న రోడ్డును వేయించాలని నాగార్జునసాగర్ నియోజకవర్గం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు కాసుల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## అపోలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్







**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** మధిర మెయిన్ రోడ్ లోని అపోలో మెడికల్ షాపు నందు ఉదయం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా మధిర టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా మరియు మధిర మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారుగుండ్ల నరసింహమూర్తి హాజరైనారు.అపోలో మెడికల్స్ వారు ఏర్పాటు చేసిన ఈ ఉచిత శిబిరంలో మధిర వాసులు అత్యధికంగా పాల్గొని ఉచిత సేవలు వినియోగించుకోవడం జరిగింది.అంతేకాకుండా అపోలో వారి రకరకాల ఉత్పత్తులు డిస్కౌంట్ ధరలకు విక్రయించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని అపోలో మేనేజర్ రవీంద్ర రెడ్డి మరియు ఎగ్జిక్యూటివ్ మురళి మరియు తెలంగాణ క్యాంప్ ఇంచార్జి అనురాగ్ పర్యవేక్షణలో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అపోలో మెడికల్ 24/7 మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని డిస్కౌంట్ కూడా అందిస్తున్నామని మధిర పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడం జరిగింది.

# అంతరరాష్ట్ర షోటకన్ కరాటే ఛాంపియన్ కరాటే మాస్టర్ శ్రీను..






మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 21 హైదరాబాద్ అంతరరాష్ట్ర షోటకన్ ఛాంపియన్ షిప్ 2025 నిర్వహించిన షోటకన్ అసోసియేషన్ ఈ నెల 16న నకరకల్ లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు గాను కరాటే మాస్టర్ శ్రీను ఆధ్వర్యంలో దేవరకొండ నుండి జె కె ఎ ఐ అసోసియేషన్ విద్యార్థులు పోటీలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనపరిచారు. ఈ సందర్భంగా దేవరకొండ లో నిర్వహించిన అభినందన సభ లో స్థానిక ఎస్ ఐ రాజు గ్రాండ్ ఛాంపియన్ షిప్ ఫైనలిస్ట్ గా గెలుపొందిన శివరామరాజును అభినదించి కప్ ని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా కరాటే వల్ల మానసిక ఉల్లాసం, శరీర దారుద్యం పెరుగుతుందని విద్యార్థులు ఎల్లప్పుడూ కృషి చేస్తూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని నా తోడ్పాటు ఎల్లపుడు ఉంటదని అభినందించారు.ప్రథమ స్థానం గెలుపొందిన వారు సమన్వి, జెనిష, వివాంక్, సాత్విక్, నికిల్,వెన్నెల,దేవ, జయాన్ష్ వేదిక్,సారిబ,చైత్రిక ,శాన్విక, త్రిశూల్ , సాయి ప్రశాంత్, అభిష, రాజ్ కుమార్, శివ రామ రాజు, అనంత లక్ష్మీ, అక్షయ,నవాజ్,ద్వితీయ స్థానం లో... హరి దీప్ , హారణ్య ,హప్స, చరణ్, సాయి వర్ధన్ చారి, నందీశ్వర్ , దినేష్, తృతీయ స్థానంలోఅనిల్, సందీప్, అరుష్ , బినిత్ గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ నర్సింహా,సీనియర్ జర్నలిస్ట్ మునిని అంజన్, ఆర్ కె ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ, ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయకుమార్, రాజా, కరాటే మాస్టర్స్ వెంకట్, ఆకాష్, అంజి,రఫీ, కబడ్డీ మాస్టర్ చరణ్, జగన్, రాము మరియు విద్యార్థులు తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ మధిర మండలం మధిర పిఎసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్,తసిల్దార్ ఆర్ రాంబాబు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ధాన్యం దిగుబడి ఎలా ఉంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు.రైతులకు న్యాయమైన మద్దతు ధర,సమాయానికి కొనుగోలు,పారదర్శక వ్యవస్థ అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు.ఏ గ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తుందని,సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తుందని చెప్పారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో కనకం సాయి దీక్షిత్,ఏ ఈ ఓ,అమృత,సొసైటీ సీఈఓ,ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా,ఏఎంసీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, మధిర సొసైటి ఛైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్ షేక్ షన్ను,వేల్పుల చెంచయ్య, ఆత్మ డైరెక్టర్ గోపాల్ రావు, నాయకులు కర్నాటి రామారావు,కొంగల ప్రసాద్ పత్తేపురపు సంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# చట్టవ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే తీవ్ర చర్యలు

### రౌడీ షీటర్లపై నిరంతర నిఘా కొనసాగుతుంది

జగిత్యాల జిల్లా నవంబర్ 21 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లపై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని ఎస్సై ఉదయ్ కుమార్ పోలీస్ స్టేషన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,ఎవరూ ఎలాంటి అసాంఘిక లేదా చట్టవ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనకూడదని, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయకూడదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు,అక్రమ కార్యకలాపాలు లేదా అనుచిత ప్రవర్తన కనపరిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని,చట్టపరమైన కేసులు నమోదు చేయబడుతాయని రౌడీ షీటర్లను హెచ్చరించటం జరిగింది. అలాగే,సత్ప్రవర్తనతో మెలిగి,సమాజంలో శాంతి భద్రతలను కాపాడేందుకు సహకరించాలని సూచించారు.

# ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు

వెంకటాపురం,నవంబర్ 21 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి : ములుగు జిల్లా, వెంకటాపురం మండలం, అబ్బాయి గూడెం గ్రామంలో, ప్రపంచ





మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఎగరవేసి తన వాడబలిజ సోదరీ సోదరీమణులకు మన జాతి గొప్పతనాన్ని తెలియజేయాలని ప్రతి ఒక్కరికి చెప్పారు. ఈ జెండా ఆవిష్కరణను నవంబర్ 21 శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా పండుగలాగా జరుపుకోవాలని వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ వాడబలిజ కుల సభ్యులకు పిలుపునిచ్చారు. వెంకటాపురం మండలంలో అబ్బాయిగూడెం గ్రామంలో వాడ బలిజ మత్స్యకార సంగం ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తం గా ప్రతి మండల గ్రామ ప్రాంతంలో విజయవంతగా ప్రపంచ మత్స్యకార దినోత్సవ జెండా ఆవిష్కరించే కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. శుక్రవారం మండల మరియు గ్రామలలో ఉదయం 9 గంటల సమయంలో తమ తమ ప్రాంతాలలో వాడబలిజ సేవా సంఘం జెండాలను ఎగురవేయాలని రాష్ట్ర కమిటీ సూచిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా మండల గ్రామాలలో జెండాలు ఎగురవేసి ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా వాడ బలిజలు ఐక్యంగా ఉండి ప్రభుత్వ పరమైన హక్కులు సాధించుకోవడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వాడబలిజలకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు తోట మల్లికార్జున్ రావు,మండల నాయకులు,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో ఇండ్లు నిర్మించుకొని బిల్లులు పొందాలి



స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 21, (మనసాక్షి గొంతుక) :రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో నిర్మించుకొని సకాలంలో బిల్లులు పొందాలని హౌసింగ్ ఏఈ అఖిల అన్నారు. శుక్రవారం మండలంలోని నమిలిగొండ గ్రామానికి చెందిన అక్కిరెడ్డి కవిత పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. సకాలంలో ఇళ్లు నిర్మించుకున్న కవితను అభినందించారు. ఈసందర్భంగా ఏఈ అఖిల మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసి సకాలంలో బిల్లులు పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసిలు పురుమాని రజాక్ యాదవ్, పులి యాకయ్య గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డాన్ బోస్కో సంస్థ మారుమూల ప్రాంతంలో బాధితులకు చేయూత సాయం



ములుగు జిల్లా నూగూర్ వెంకటాపురం మన సాక్షి గొంతుక ప్రతినిధి: మండలంలోని బోదాపురం గ్రామం పంచాయతీ సీతారాంపురం గ్రామం లోని కాఫేడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామ ప్రాంతంలో వరద బాధితులకు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ నిత్యవసర సరుకులు పంపిణీ 60 కుటుంబాలకు 10కేజీ బియ్యం.కేజీ పంచాదార నూనె కేజీ దుప్పట్లు పప్పు చింతపండు మసాలా పసుపు శనగలు కారం సబ్బులు ? గోధుమ పిండి .బరకం 3000 రూపాయల విలువ చేసే సామాగ్రిలు ఇవ్వడం జరిగింది కుటుంబాలకు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాన్ బోస్కో రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్ హాజరైనారు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ చేసే సేవలను పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సంస్థను ఇక ఎన్నో సేవలు అందించాలని కోరడం జరిగింది ఈ సమావేశాన్ని మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతంలో ప్రజలు వరద సమయం లోఅనేక ఇబ్బందులు పడుతున్నారు కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు అని గ్రామం లోనీ ఆచారం సాంప్రదాయం మరించి పోతున్నారు మన ఆచారాలను కాపాడుకోవాలని తెలియజేసినారు ప్రారంభించినారు ఏజెన్సీ ఏరియాలో ప్రాంతంలోఉపయోగపడే వివిధ పథకాలు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుంది అని కొనియాడినారు అలాగే బడి మానేసిన పిల్లలను పాఠశాలలో చేర్పించే విధంగా చెయ్యాలని గ్రామస్తులకు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ గొంది హనుమంత్. వెంకటాపురం యానిమేటర్స్ ప్రశాంత్ నరేష్ ఇందిరా సుజల పద్మ ప్రజలు సీతారాంపురం గ్రామస్థులు పాల్గొనడం జరిగింది

# విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బెంచీల పంపిణీ చేసిన ఎంపీ వంశీ కృష్ణ





**జగిత్యాల జిల్లా నవంబర్ 21 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బెంచ్‌ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈకార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పాఠశాలల్లో విద్యా సదుపాయాలను మెరుగుపర్చేందుకు లక్ష్యంగా ట్రస్ట్ తరఫున బెంచ్‌లు పంపిణీ చేయగా, స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ వంశీ కృష్ణ మాట్లాడుతూ"గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఎంతో కీలక భూమిక పోషిస్తోంది. విద్యార్థులకు మెరుగైన వసతులు అందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అత్యంత అవసరం" అని పేర్కొన్నారు.అలాగే ఆయన మాట్లాడుతూ"మా తాతగారి కాలం నుండి ఇప్పటి వరకు పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో మా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దాదాపు 50,000 బెంచులు అందజేయడం మా కుటుంబానికి గర్వకారణం. భవిష్యత్తులో మరింత సేవలను విస్తృతంగా కొనసాగిస్తాము" అని తెలిపారు.అదేవిధంగా ఎంపీ ఇంకా ప్రకటిస్తూ"దాదాపు 2,000 బోర్‌వెల్లు కూడా ప్రజల అవసరాలకు ఏర్పాటుచేసినందుకు ఆనందంగా ఉంది. కొన్ని పాఠశాలలు అత్యవసరంగా కోరిన బాత్రూం సదుపాయాల కోసం వెంటనే నిధులు కేటాయిస్తాం. ఈ పాఠశాలకు సంబంధించిన ఇతర అవసరాలపై కూడా వెంటనే చర్యలు తీసుకుంటాం. ఎంపీ లాడ్స్ నిధులు లేదా విశాఖ నుండి డీజిల్ సహాయంతో త్వరగా పూర్తి చేస్తాం" అని హామీ ఇచ్చారు.

# రైతు వ్యతిరేక విధానాలను మానుకోవాలి




**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.** జనగామ జిల్లా బచ్చన్నపేట ఏ ఐ కే స్. సిఐటియు. ఏఐఏ డబ్ల్యు సంఘాలతో బచ్చన్నపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తాహ సిల్దార్ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యుత్ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందన్నారు, రైతులు వ్యవసాయ కార్మికులకు సమగ్ర రుణమాఫీ పథకాన్ని అమలు చేయాలని కనీస మద్దతు ధరల చట్టం కొనుగోలు గ్యారంటీ చేయాలన్నారు, వరి సేకరణ పై పరిమితిని 17 శాతం నుండి 22 శాతానికి పెంచాలన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మికుల పై తెచ్చినటువంటి నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని అన్నారు, ప్రకృతి వైపరీత్యాలను జాతీయ విపత్తుగా ప్రకటించి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలన్నారు, సమగ్ర గ్రామీణ ఉపాధి చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని వ్యవసాయ కూలీలకు పెండింగ్లో ఉన్నటువంటి ఉపాధి డబ్బులను వెంటనే అందించాలన్నారు, రైతులు వ్యవసాయ కార్మికులకు నెలకు పదివేల రూపాయల వృద్ధాప్య పెన్షన్ అందించాలన్నారు, ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు మినలాపురం ఎల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తాడెం రాములు, ఇంజ ఎల్లయ్య, ఉప్పల ,గాలయ్య, మన్నె లక్ష్మి ,కల్పన, గుండ రవి, బైరగోని బలరాములు, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులారా.. నూలుదుంప,వలలు చేతబూని కరీంనగర్‌కు తరలిరండి!

## నవంబర్ 25 మహాసభను చరిత్రాత్మక విజయంగా తీర్చిదిద్దుదాం



**రాజేంద్రనగర్, నవంబర్ 21మన సాక్షి గొంతుక**తెలంగాణ మత్స్యకారమత్స్య కార్మిక సంఘం రాష్ట్ర నాలుగో మహాసభను ఘనంగా విజయవంతం చేయాలని పిలుపునిస్తూ శంషాబాద్‌లో మహాసభ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. నవంబర్ 25న కరీంనగర్‌లో జరగనున్న ఈ మహాసభకు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మత్స్యకారులు తరలివచ్చి సంఘ బలోపేతాన్ని ప్రపంచానికి చాటాలని నాయకులు డంకా ధ్వనించారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నరసింహ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి నేతృత్వం వహించారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నీరటి మల్లేష్, శంషాబాద్ మండల కోశాధికారి బొబ్బిలి మనోజ్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు కొండ్రముని శ్రీశైలం, దీపక్ ముదిరాజ్, రాచపల్లి సిద్దేశ్వర్, పూలపల్లి సిద్ధులు, ఆవుల ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ"మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ హక్కులు%-%సౌకర్యాల కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. ఈ మహాసభ మత్స్యకారుల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుంది. వేలాది మందిగా హాజరై సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం" అని అన్నారు.శంషాబాద్ మండల కోశాధికారి బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ "మత్స్యకారుల హక్కుల పోరాటంలో మన సంఘం ఎప్పుడూ అగ్రపంక్తిలో ఉంటుంది. ఆవిష్కరించిన పోస్టర్ మన సమాజ ఐక్యతకు నిదర్శనం. నవంబర్ 25న ప్రతి మత్స్యకార కుటుంబం కరీంనగర్చేరుకోవాలి.నూలుదుంప%-%వలలు చేతపట్టుకుని తరలివచ్చి మన భవిష్యత్తు కోసం ఐక్యంగా నిలబడాలి" అని డప్పు కొట్టారు.శంషాబాద్ మండల ఉపాధ్యక్షులు కొండ్రముని శ్రీశైలం మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్త మత్స్యకార శక్తిని ఒకే చోట చాటే మహా సందర్భం ఇది. మన హక్కులు, వృత్తి రక్షణ కోసం ప్రతి ఒక్కరూ సభకు చేరుకోవాలి" అని కోరారు.2001లో స్థాపించబడిన సంఘం 2025లో ఇరవై ఐదు ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ఈ మహాసభను రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో నిర్వహిస్తున్నట్టు నాయకులు తెలిపారు. "చరిత్రలో నిలిచిపోయేలా లక్షలాది మందితో సభను నింపి మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టే సందర్భంగా దీన్ని తీర్చిదిద్దుకుందాం" అని నాయకులు సంయుక్తంగా పిలుపునిచ్చారు.



# నంచర్లలో లో-వోల్టేజ్ సమస్యకు తెరపడింది

**మన సాక్షి గోంతుక న్యూస్// మహమ్మదాబాద్ ప్రతినిధి:**నంచర్ల గ్రామ ప్రజలను నెలల తరబడి వేధించిన లో-వోల్టేజ్ సమస్యకు చివరకు పరిష్కారం లభించింది. రాత్రివేళల్లో బల్బులు వెలగకపోవడం, మోటార్లు పనిచేయకపోవడం, విద్యార్థులు చదువులకు అంతరాయం కలగడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్న గ్రామస్తులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకుండానే ఉన్నారు.ఈ నేపథ్యంలో గ్రామ సమస్యను పట్టించుకొని ముందుకు వచ్చిన మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం నారాయణ, విద్యుత్ అధికారులను ప్రత్యక్షంగా కలిసి ప్రజల కష్టాలను వివరించారు. దీనిపై వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ, సంబంధిత ప్రాంతంలో 25 కేవీ సామర్థ్యం గల కొత్త టీడీఆర్ ను ఏర్పాటు చేయించింది.టీడీఆర్ ఏర్పాటు తర్వాత విద్యుత్ ఒత్తిడి సమస్య పూర్తిగా తగ్గిపోవడంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. శాశ్వత పరిష్కారం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, సమస్యను అధికారులకు తీసుకెళ్లిన నారాయణకు, అలాగే సమయానికి చర్యలు తీసుకున్న విద్యుత్ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక నేతలు ఈసా బస్రావి, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు రాంలాల్, అనంతయ్య గుప్తా, విద్యుత్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రాథమిక విద్యా ప్రమాణాలపై దృష్టి



**మన సాక్షి గోంతుక న్యూస్//మహమ్మదాబాద్ ,గండీడ్ ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా,గండీడ్ మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్ విజయవంతంగా ముగిసింది. మండల పరిధిలోని సుమారు 50 శాతం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఎంఈఓ రుద్రారం జనార్ధన్, ప్రాథమిక దశలో విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు పక్కాగా అలవడేలా చూడాలని సూచించారు. ఎఫ్.ఎల్.ఎన్ (%ఖీశీబఅఞఅశీఖ్రీ రాఞవతీఖఎం ఙ చీబఎవతీఖఎం%) అమలు విధానంపై ఆయన ప్రత్యేకంగా దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.అదేవిధంగా పాఠశాలల వారీగా సూత్రీకృత సమ్మేటివ్ అసెస్మెంట్%-%1 ఫలితాలపై ఉపాధ్యాయులతో సమీక్ష చేపట్టి, విద్యార్థుల బలహీన విభాగాలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. %ూాఙూ% ఆధారిత కంప్యూటర్ బోధన అమలు జరుగుతున్న పాఠశాలల ఉపాధ్యాయులు తమ అనుభవాలు, ఫలితాలు మీటింగ్‌లో వెల్లడించారు. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్ వినియోగం, ఫీడ్‌బ్యాక్ నమోదు వంటి అంశాలపై కూడా చర్చ జరిగింది.కార్యక్రమంలో సల్కర్‌పేట్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ విజయలక్ష్మి, వెన్నచేడ్ స్కూల్ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ రవిబాబు, ఆర్.పీ. సంజీవ్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.కిషన్, ఎల్.సేవియా, అంగడి అరుణదేవి, మంజుల, భారతి, పి.ఆర్.టి.యు%-%టీఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టీఎస్‌యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టిపిఆర్టియూ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, సిపిఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, టీజియుఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌తో పాటు ఉపాధ్యాయులు, సీఆర్పీలు అపర్ణ, వసంత తదితరులు పాల్గొన్నారు.

# చెంచుల సమస్యల పరిష్కారానికి చెంచుల చెంతకే వెళ్లిన జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్** మండలం : జిల్లా అధికార యంత్రాంగం తో సహా నెల్లికల్ చెంచు వాని తండా సందర్శన.తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ తమ వద్దకే వచ్చినందుకు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపిన చెంచులు.ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి సీరియస్ గా ప్రజాలవద్దనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు.ఇంతలో నల్గొండ జిల్లా ,తిరుమలగిరి సాగర్ మండలం,నెల్లికల్ చెంచువాని తండా కు చెందిన ఆదెమ్మ ఒక పిటీషన్ ను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. అందులో ప్రధానంగా తమ తండాలో ఆధార్ కార్డులు, వివిధ ధ్రువపత్రాలు లేనందున తమ తాండ వాసులందరూ ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నామని,మారుమూల గిరిజన ప్రాంతంలో ఉండే తమకు ప్రభుత్వ లబ్ధి అందటం లేదని ఉంది.ఈ విషయాన్ని సావధానంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఒక చెంచు మహిళ సుదూర ప్రాంతం నుండి నల్గొండకు వచ్చి సమస్యలను చెప్పడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నేరుగా నెల్లికల్ చెంచు వాని తండాకే వెళ్లి చెంచు తండావాసుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించారు.

# జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అనుముల మండల స్థాయి

# చెక్ ముకీ సైన్స్ టాలెంట్ టెస్ట్.



**మన సాక్షి గొంతుక ప్రతినిధి నాగార్జున సాగర్ నియోజకవర్గం**అనుముల మండలం హాలియా ఎం.ఆర్.సీ. జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో అనుముల మండల స్థాయి చెక్ ముకీ సైన్స్ టాలెంట్ టెస్ట్ విజయవంతంగా నిర్వహించబడింది. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, ఆలోచనా శక్తి, పరిశోధనా ఆసక్తి పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెజిటెడ్ హెడ్మాస్టర్లు శ్రీ కె. వెంకటరమణ రెడ్డి మరియు శ్రీమతి శైలజ హాజరై, టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, శాస్త్ర విద్య ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమాన్ని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు లింగాల సైదులు మరియు జిల్లా ఉపాధ్యక్షులు కత్తి కోటి రెడ్డి సమన్వయంతో సజావుగా నిర్వహించారు. మండలం లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలల నుండి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.టాలెంట్ టెస్ట్ ఫలితాల ప్రకారం, జిల్లా స్థాయికి అర్హత సాధించిన పాఠశాలలు క్రింది విధంగా ఉన్నాయి. జెడ్పిహెచ్ఎస్ చింతగూడెం(ఇంగ్లీష్ మీడియం) కె.జి.బి.వి హాలియా (ఇంగ్లీష్ మీడియం) వి.ఎస్.ఆర్ హైస్కూల్ (ఇంగ్లీష్ మీడియం) హాలియా జెడ్పిహెచ్ఎస్ హాలియా (తెలుగు మీడియం) జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు గెజిటెడ్ హెడ్మిస్ట్రెస్ శ్రీమతి శైలజ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేయడం జరిగింది. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరింత ప్రభావవంతంగా ఉండాలని ఆమె తెలిపారు.జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు విద్యార్థుల్లో శాస్త్రీయమైన ఆలోచన, సృజనాత్మకత, సమస్యల పరిష్కార నైపుణ్యాల పెంపుపై దృష్టి పెట్టి ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు ప్రతి ఏడాది నిర్వహించాలని సంకల్పం వ్యక్తం చేశారు.పాఠశాల స్టాఫ్, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రసిద్ధులు ఈ కార్యక్రమానికి అందించిన సహకారం ప్రశంసనీయం.



# అధర్మంపై ధర్మం గెలుపు

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... లోకల్ బాడీ ఎలక్షన్ల విజయానికి సంకేతకంగా ఒక నెల ముందే విజయ అందుకున్న పి ఎస్ సి ఎస్ చైర్మన్ లను న్యాయస్థానంపై మరింత నమ్మకం పెరిగిందని అధర్మంపై ధర్మం గెలిచిందని కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా మహేశ్వరం మరియు కందుకూరు మండలాల సొసైటీ చైర్మన్ లను తొలగించి అడ్డదారిన జీవో లతో ఎన్నుకున్న వాళ్లని తక్షణమే తొలగించి పాత చైర్మన్ లను నియమించాలని హైకోర్టు స్పష్టం చేసింది మహేశ్వరం మండల కేంద్రంలో పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తో పాటు వైస్ చైర్మన్ వెంకటరెడ్డి మరియు డైరెక్టర్లను మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో.. మహేశ్వరం మండల కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి ప్రతి ఒక్కరూ ధన్యవాదాలు తెలియజేశారు

# హైదరాబాద్ జిల్లా మైనారిటీ వెల్ఫేర్ పాఠశాలకు మా మహేశ్వరం

# నియోజకవర్గ భూములు ఎందుకు - శ్రీరాములు అందెల





**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని మామిడిపల్లి గ్రామంలో50 ఎకరాల భూభాగంలో హైదరాబాద్ జిల్లాకు చెందిన మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణం చేస్తున్నారని తెలిసి ఆ ప్రాంతాన్ని ఈరోజు లిరంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములులి స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మొదటిగా ఆ ప్రాంతంలో ఉన్నటువంటి సీతారామచంద్ర స్వామి వారి ఆలయాన్ని, పెద్దమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని, రంగనాయకుల స్వామి ఆలయాన్ని సందర్శించి హిందూ బంధువులు అందరితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ“ఈ భూమిలో అనేక ఆలయాలకు సంబంధించిన భూములు ఉన్నాయని నియోజకవర్గ హక్కులకు సంబంధం లేని, హైదరాబాద్ జిల్లాకు చెందిన లిమైనారిటీ స్కూల్‌నులి ఇక్కడ ఎందుకు నిర్మించాలి అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మరియు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని ప్రశ్నించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రభుత్వానికి చాలానే ఖాళీ స్థలాలు ఉన్నాయని అవన్నీ వదిలి మహేశ్వరంకి వచ్చి ఇక్కడ నిర్మించడం వెనుక ఎవరి ప్రయోజనాలు ఉన్నాయి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో దేవాలయ భూములను ఇండస్ట్రీలకు నిర్బంధంగా ఇచ్చేశారుబీ కానీ వాటికి ప్రత్యామ్నాయంగా ఒక్క గజం భూమి కూడా ఇవ్వలేదు అని గుర్తు చేశారు. సూర్యగిరి ఎల్లమ్మతల్లి ఆలయానికి ఇంతవరకు సరైన రోడ్డు సౌకర్యం లేదు, హిందువుల ఆస్తులకు రక్షణ లేకుండా పోయే పరిస్థితిని సబితా ఇంద్రారెడ్డి తెచ్చారన్నారు. “హిందూ దేవాలయ భూములను పట్టించుకోని ప్రభుత్వం, హామీ చేసిన అభివృద్ధి పనులన్నీ మధ్యలో ఆపేసి, కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల కోసం అవసరం లేని పనులు మాత్రమే చేస్తోంది. ఇది మహేశ్వరం ప్రజలపై అన్యాయం. ఇక్కడ ఎట్టి పరిస్థితుల్లోనూ మైనారిటీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణాన్ని అనుమతించము. ప్రభుత్వం వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ప్రజలతో సమావేశమై వారి అభ్యంతరాలను విన్నారు.“ఇది నియోజకవర్గం గౌరవానికి, ప్రజల హక్కులకు జరిగిన దాడి. మహేశ్వరంలో హిందువుల, దేవాలయాల భూములను రక్షించడం మా బాధ్యత. ఈ విషయంపై పోరాటానికి వెనక్కి తగ్గే ప్రశ్నే లేదు” అని స్పష్టం స్పష్టం చేసి స్థానికులకు మనోధైర్యాన్ని అందించారు.



# “జై శ్రీరామ్” నినాదంపై 18 ఏళ్ల

# క్రితం పెట్టిన కేసు కొట్టివేత

**షాద్ నగర్, నవంబర్ 21 (మన సాక్షి గొంతుక):** “భారత్ మాతా కీ జై... జై శ్రీరామ్” అంటూ దేశభక్తి నినాదాలు చేశారనే ఆరోపణతో 2008 డిసెంబర్ 6న రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో బీజేపీ నాయకులపై పోలీసులు నమోదు చేసిన కేసును సరిగ్గా 18 సంవత్సరాల తర్వాత షాద్‌నగర్ కోర్టు పూర్తిగా కొట్టివేసింది.శుక్రవారం నాడు న్యాయమూర్తి వెల్లడించిన తీర్పుతో 16 మంది నిందితుల్లో 14 మంది కోర్టులో హాజరై నిర్దోషులుగా బయటపడ్డారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు భావోద్వేగానికి లోనయ్యారు.కేసులో నిందితులుగా ఉన్నవారిలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, పి.కృష్ణా రెడ్డి, నందిగాం వెంకటేష్, అశోక్ గౌడ్, వెంకటేష్ గుప్తా, నరసింహ గౌడ్, బాల్వంతు రెడ్డి, వెంకటేష్ దివిటి, రాఘవులు, వెంకటేష్ యాదవ్, కుమార్, శ్రీరామ్ యాదవ్, కొండల్ రెడ్డి, వీర ఆంజనేయులు రెడ్డి తదితరులు ఉన్నారు.ఈ దీర్ఘ న్యాయ పోరాటంలో మరణించిన మాజీ మహిళా నాయకురాలు వనంఝాన్సీ, ఖాజాన్న గౌడ్‌లను నాయకులు కన్నీటి పర్యంతంగా స్మరించుకున్నారు. అడ్వకేట్లు మహేందర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మురళి ఈ కేసును నిబద్ధతతో నడిపించారు.“మా గొంతుకలను నొక్కలేరు”తీర్పు అనంతరం స్థానిక బీజేపీ నాయకుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఘాటుగా స్పందించారు. “దేశభక్తి నినాదాలపై తప్పుడు కేసులు పెట్టి ప్రజల జాతీయ భావాన్ని అణచలేరు. ప్రభుత్వాలు మారవచ్చు... కానీ భారత్ మాత పట్ల మా నిబద్ధత ఎప్పటికీ తగ్గదు” అని ధీమా వ్యాఖ్యానించారు.18 ఏళ్లుగా వేలాడుతూ వచ్చిన ఈ కేసు కొట్టివేయడంతో బీజేపీ శ్రేణుల్లో సంబరాలు వాతావరణం నెలకొంది.

# మహేశ్వరం ఆర్టీసీ

# బస్సులో కిచ్చన్న



**( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని ప్రతీ బీద కుటుంబాన్ని ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆడపడుచులకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల నెలకు దాదాపు రూ.3000 నుంచి రూ.4వేలు ఆదా అవుతుందని కిచ్చెన్న చెప్పారు. మహేశ్వరం పట్టణంలో ఆర్టీసీ బస్సు ఎక్కి పలువురు మహిళా ప్రయాణికులతో లక్ష్మారెడ్డి ముచ్చటించారు. మహేశ్వరం డిపో ద్వారా ఉచితంగా 36 వేల మంది మహిళా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నట్లు కె ఎల్ ఆర్ స్పష్టం చేశారు.రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి త్వరలోనే మహేశ్వరం, కందుకూరు మండలాలకు ప్రతీ ఊరికి బస్సు సౌకర్యం కల్పిస్తామని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్ పర్సన్ తీగల అనితారెడ్డి సహా మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీలు, గ్రామ, బూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
MANA SAKSHI GONTHUKA TELUGU PAPER
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా విలేకరులు కావలెను.




Cell:9948686969 ,96763 33440

RNI:TGTEL/25/A1032 ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
PRAJA GONTHUKA NEWS
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు ,మండలల వారీగా విలేకరులు కావలెను.




Cell:9948686969 ,96763 33440

మన సాక్షి
గొంతుక
శనివారం22నవంబర్2025

# జానంపల్లి స్టేజ్ వద్ద బైకుల ఢీ: ఒకరికి తీవ్ర గాయాలు



మన సాక్షి గోంతుక న్యూస్// మహమ్మదాబాద్ ,గండీడ్ ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని జానంపల్లి స్టేజ్ సమీపంలోని సర్వీస్ రోడ్డుపై శు క్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఉదయం 9 గంటల సమయంలో రెండు బైకులు ఎదురు ఎదురుగా ఢీకొనడంతో జానంపల్లి గ్రామానికి చెందిన చెన్నయ్య (42) కుడికాలు విరిగింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. తక్షణమే అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది గాయపడిన చెన్నయ్యను పాలమూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.తండ్రి పేరు పెంటయ్యగా గుర్తించిన చెన్నయ్యపై వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంలో మరో వ్యక్తికి స్వల్పంగా తగిలినట్లు సమాచారం.

# కందుకూరులో తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించిన కల్వకుంట్ల కవిత

## మహేశ్వరం అంటేనే లక్కీ అనే పేరు ఉంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత





( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రంలో.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ జనం బాటలో భాగంగా రెండు రోజులు రంగారెడ్డి జిల్లాలో పర్యటిస్తూ మహేశ్వరంలో ప్రజలకు ఉన్న అనేక సమస్యలు వాటిని ఎలా పరిష్కరించాలన్న దానిపై స్థానికులను మేధావులతో చర్చించడం జరిగింది మహేశ్వరంలో జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పాండురంగ రెడ్డి ఆధ్వర్యంలో.. జాగృతి ఆఫీస్ ఏర్పాటు చేశారు నియోజకవర్గం స్థాయిలో గతంలో ఉన్న ఆఫీసులు కాకుండా ఇది తొలి అడుగు జాగృతి కార్యాలయం ప్రజలకు మంచి జరగాలని మహేశ్వరం అంటేనే లక్కీ అనే పేరు ఉంది జాగృతికి కూడా శుభం జరగాలి మహేశ్వరంలో గతంలో ఉద్యమంలో పనిచేసిన జాగృతి కార్యకర్తలు మళ్లీ సొంతగూటికి చేరుకుంటున్నారు పెద్ద ఎత్తున చేరుతూ జాగృతిని మరింత బలోపేతం చేయాలని కల్వకుంట్ల కవిత తెలియజేశారు

# మహేశ్వరం గడ్డ బిఆర్ఎస్ అడ్డ



( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 21:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయంగా మహేశ్వరం మరియు కందుకూరు మండలాలలో సొసైటీ చైర్మన్ లను తొలగించడం పట్ల పార్టీ వైఖరి అడ్డదారి దొంగ జీవోలతో బిఆర్ఎస్ పార్టీ చైర్మన్ లను తొలగించి కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని నియమించడంతో కోర్టుకు వెళ్లడం జరిగింది హైకోర్టు తక్షణమే తొలగించిన పాత చైర్మన్ లను మహేశ్వరం పిఎస్సిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ ని యదావిధిగా విధులు నిర్వహించాలని హైకోర్టు స్పష్టం చేయడం జరిగింది తిరిగి యధావిధిగా మహేశ్వరం పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ తో పాటు వైస్ చైర్మన్ వెంకటరెడ్డి మరియు డైరెక్టర్లను నియమించడం జరిగింది మాజీ మంత్రి సబితఇంద్రరెడ్డికి పిఎసిఎస్ చైర్మన్ ల పట్ల ప్రత్యేక చొరవ తీసుకున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు మహేశ్వరం ప్రజానీకం తెలియజేయడం జరిగింది

# వైభవంగా హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం





మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం ఆములూరు గ్రామంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ గాయత్రి మహాయజ్ఞం అత్యంత వైభవంగా జరిగింది. హిందూ సంప్రదాయ ఉట్టిపడేలా నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.హనుమాన్ ఆలయ మెట్లపై (పడి) ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ 'పడిపూజ' కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా భక్తులు తమ కోరికలు నెరవేరుతాయని, స్వామివారి అనుగ్రహం పరిపూర్ణంగా లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసించారు.యజ్ఞ మహోత్సవంలో భాగంగా ఉదయం అఖండ దీపారాధన, గణపతి పూజ, కలశ మహోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మద్దిమడుగు పీఠాధిపతి కేతావత్ జయరాం, శ్రీ హనుమాన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాయప్రోలు మురళి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు హిందూ సంప్రదాయం యొక్క గొప్పతనాన్ని, యజ్ఞాల ప్రాముఖ్యతను గురించి భక్తులకు చక్కగా వివరించారు.యజ్ఞ కార్యక్రమాలను పురోహితులు కసిరెడ్డి కృష్ణారెడ్డి శాస్త్రోక్తంగా నిర్వహించారు. కేసరి భజన బృందం చే నరేష్ గురు స్వామి భజన చే గ్రామ యువతను గ్రామ ప్రజలను ఉర్రూతలూగించారు.ఈ మహోత్సవంలో స్థానిక ప్రజలు, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆంజనేయస్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం హనుమాన్ గాయత్రి మహాయజ్ఞానికి దాతలుగా సహకరించి గ్రామ ప్రజలు, ఇతర గ్రామస్తులను సన్మానించారు.



# చెకుముకి ప్రతిభా పరీక్షలో జిల్లా స్థాయికి ఎంపికైన గౌతమ్ స్కూల్ విద్యార్థులు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి ప్రతిభా పరీక్షల్లో గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ గుర్రంపోడు బ్రాంచికి చెందిన 8వ తరగతి విద్యార్థిని షేక్ జబియా నాజ్, 9వ తరగతి విద్యార్థిని మిట్టపల్లి అక్షయ,10 వ తరగతి విద్యార్థిని ఇటికాల దీక్షిత లు చెకుముకి ప్రతిభా పరీక్షల్లో మండల ప్రథమ స్థాయిలో గెలుపొంది జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి మండల విద్యాధికారి నోముల యాదగిరి ప్రశంసా పత్రాలను అందజేశారు. చెకుముకి ప్రతిభా పరీక్షలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను, విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను సహకరించిన తల్లిదండ్రులను గౌతమ్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నింబారి రమేష్ రెడ్డి,కరస్పాండెంట్ శిరీషా రెడ్డి, గుర్రంపోడు బ్రాంచ్ ప్రిన్సిపాల్ రాచెల్ నాలో అభినందించారు. చెకుముకి ప్రతిభా పరీక్షలు నిర్వహించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుర్రంపోడు గౌతమ్ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి,వెంకట్ రెడ్డి, యాదగిరి,నాగరాజు,రమేష్, గాయత్రి,పవన్,యమున తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్‌జేయూ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ: తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గన్ను కార్తీక్ ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ పేర్కొన్నారు.పట్టణంలో కెమిస్ట్ భవన్‌లో యూనియన్ గౌరవ అధ్యక్షుడు ఎం.శివకుమార్,గౌరవ సలహాదారుడు చీల కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో కార్తీక్ కు నియామక పత్రం అందజేశారు.అదేవిధంగా కార్యనిర్వహణ కార్యదర్శిగా తుంగ కౌశిక్ ను నియమించారు.ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు పలు తీర్మాణాలు చేశారు.గతంలో ఇక్కడ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేసిన బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్ రాష్ట్ర కమిటీకి,చీల కిరణ్ ను జాతీయ కమిటీకి సిఫార్స్ చేస్తూ తీర్మానించారు.అలాగే రాబోయే రోజుల్లో జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంతో పాటు సామాజిక కార్యక్రమాల్లో జిల్లా కమిటీ ముందజలో నడిచే విధంగా పలు ప్రణాళికలు రూపొందించారు.సమావేశంలో టీఎస్‌జేయూ జిల్లా కోశాధికారి కొన్నె ఉపేందర్, టీఎస్‌జేయూ జిల్లా ఉపాధ్యక్షులు గంగిశెట్టి మహేశ్‌కుమార్,గుడికందుల కృష్ణ,చిటుకుల ఆంజనేయులు,సహాయ కార్యదర్శిపి.రాజు,కార్యవర్గసభ్యులుకొండశ్రీనివాస్,పి.అనీల్‌బాబు,గుండా రాజు,సల్ల రవీందర్, అఫ్రోజ్,ఓంకార్,రమేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెద్దపహాడ్ గ్రామంలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా,ఆరోగ్య మరియు నైపుణ్యాల అభివృద్ధికి ఉద్దేశించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలను దత్తత తీసుకోవడంతో పాటు విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులకు అప్ గ్రేడ్ మై క్లాస్ రూమ్ సంస్థ సహకారముతో కళ్ళజోడులు పంపిణి మరియు వాసన్ ఐ కేర్ హాస్పిటల్ వారిచే కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ శిరీష హాజరై మాట్లాడుతూ పాఠశాలల బలోపేతం కొరకు ముందుకు వచ్చి మా గ్రామాన్ని దత్తాత తీసుకొని పిల్లలకు అవసరం అయిన విద్య, కళలు మరియు ఆరోగ్యం వంటి అంశాల పైన పని చేయడం అభినందనియం అని పేర్కొన్నారు.అదే విధముగా హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు యు. శ్రీహరి మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ తమ పాఠశాలను దత్తత తీసుకొని పిల్లలకు అవసరం అయిన కంప్యూటర్,సైన్స్ ల్యాబ్,స్పోకెన్ ఇంగ్లీష్ మరియు మోటివేషన్ లాంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా తమ పిల్లల అభివృద్ధికి ఎంతగానో సహాయ పడుతుంది అని అన్నారు.ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ వెన్నెల మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారిలో వున్న నైపుణ్యలను గుర్తించి వారిని ఆయా రంగాలలో అభివృద్ధి చెందే విధముగా సేవలు కొనసాగించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రాథమిక పాఠశాల హెచ్ ఎమ్ మాట్లాడుతు పిల్లలకు అవసరం అయిన ప్రతి అంశాన్ని తీసుకొని వారి అభివృద్ధికి కృషి చేయడం చాలా సంతోషం అని ఆనందాన్ని వ్యక్తపర్చడం జరిగింది.ఈ కార్యక్రమములో ఎర్త్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాజు ఆంజనేయులు,మోటివేషన్ స్పీకర్ నరేష్,తదితర ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా హైదరాబాదులో ఫిషరీస్ డైరెక్టర్ నిఖిల,ఫిషరీస్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ సాయి చేతుల మీదుగా జనగామ జిల్లా బెస్ట్ సొసైటీ అవార్డును జనగామ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ నిమ్మల స్వామి ముదిరాజ్ అందుకోవడం జరిగింది.

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ:

# గుర్రంపోడులో 'జిమ్ మై ఫిట్నెస్' హెల్త్ క్లబ్ ఘనంగా ప్రారంభం



**మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:**నల్గొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో అత్యాధునిక సదుపాయాలతో కూడిన 'జిమ్ మై ఫిట్నెస్' హెల్త్ క్లబ్ నూతనంగా ప్రారంభమైంది. స్థానిక యువతలో ఫిట్‌నెస్‌పై ఆసక్తిని పెంచే లక్ష్యంతో నాంపల్లి రోడ్డులోని ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా ఈ క్లబ్‌ను ఏర్పాటు చేశారు.శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా జిమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. నేటి బిజీ జీవితంలో ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. గుర్రంపోడులో ఇలాంటి మంచి సదుపాయం అందుబాటులోకి రావడం సంతోషకరం," అని పేర్కొన్నారు.జిమ్ యజమాని బొడ్డుపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ, సభ్యులకు మెరుగైన శిక్షణ, నాణ్యమైన పరికరాలు అందిస్తామని తెలిపారు.అలాగే, 'ఫ్రెండ్స్ ఫిట్నెస్ దేవరకొండ' యజమాని సాబేరు మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో ఫిట్‌నెస్‌కు కొంత సమయాన్ని కేటాయించాలి. ఈ కొత్త జిమ్ ద్వారా గుర్రంపోడు ప్రజలకు ఆ అవకాశం లభించడం సంతోషకరం. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి జిమ్‌లు దోహదపడతాయి," అని అన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రంపూడు మాజీ సర్పంచ్ సయ్యద్ మియా, కుప్ప అమరేందర్, మదర్ష, ఫ్రెండ్ ఫిట్నెస్ దేవరకొండ యజమాని సాబేరు, షరీఫ్, సైదులు, అబ్బాస్, రాఖి, గని, స్థానిక యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ నూతన హెల్త్ క్లబ్ గుర్రంపోడు వాసులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు.



# షీల్డ్, ప్రశంస పత్రాలు అందుకున్న, టాలెంట్ స్కూల్ విద్యార్థులు:

**సత్తుపల్లి నవంబర్ 21, ప్రజా గొంతుక న్యూస్:** రాంబాబుచెకుముకి టాలెంట్ టెస్ట్ లో టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ.

జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో ఈరోజు సత్తుపల్లి మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నారపోగు రామ్ చరణ్, ముప్పాల కావ్య, షేక్ ఆస్పియా లు ద్వితీయ స్థానం సాధించి గంగారం బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ మరియు సత్తుపల్లి విద్యాశాఖ అధికారి చేతులు మీదగా షీల్డ్ మరియు ప్రశంస పత్రాలు అందుకోవడం జరిగింది.. విజేతులను టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు. మరియు ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

# నిర్మాణం పూర్తయిన ఇండ్లను పేదలకు పెంచాలి...



**మన సాక్షి గొంతుక /తొర్రూరు నవంబర్ 21.** తొర్రూర్ మున్సిపల్ పట్టణంలోని కట్టిన ఇండ్లను పంచలేదనే గత ప్రభుత్వాన్ని గద్దె దించి.. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇండ్లను పంపిణీ చేయకుండా ఉండడం సరికాదు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయాలని రిటైర్డ్ టీచర్, యూటీఎఫ్ నాయకులు బంధు నారాయణ డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8వ రిలే దీక్షలకు రిటైర్డ్ టీచర్ సంఘీభావం తెలిపారు. అనంతరం సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బందు నారాయణ మాట్లాడుతూ.. ఇండ్లు లేని నిరుపేదలు 7 నెలలుగా నిరసనలు తెలుపుతుంటే స్థానిక ఎమ్మెల్యే స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరి కాదని ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి ఇండ్లు లేని నిరుపేదలకు వెంటనే ఇండ్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు డోనుక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, కొమ్మనబోయిన యాకయ్య, దొమ్మటి సోమయ్య, కొమ్మనబోయిన పుష్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ అమీర్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట కమిటీ లీడర్లు శోభ, వరలక్ష్మి, అరుణ, శమీన, అమీన, రాధ, మంజుల, శ్రీలత, సాయిలు స్వరూప, సభ్యులు గడ్డల మల్లయ్య, రామగిరి రవి శంకర్, దస్తరి భాగ్య, గాజుల లక్ష్మి, ఈదురు లక్ష్మి, మోతే చైతన్య, చెడుపాక శారద, బొమ్మన బోయిన రజిత, కొలిపాక నవిత, వెన్నెల, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం** నియోజకవర్గం లోని నాలుగు మండలాలు ఇబ్రహీంపట్నం, యాచారం, మంచాల, అబ్దుల్లాపూర్మెట్ నాలుగు మున్సిపాలిటీలు ఆదిభట్ల, తుర్కయంజాల్, అంబర్పేట్, ఇబ్రహీంపట్నం లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు విద్యలో నైపుణ్యం పెంచుకొనుటకు గత నాలుగు రోజుల నుంచి ఫౌండర్ బూడిద రామ్ రెడ్డి చేతులమీదుగా ఆల్ ఇన్ వన్ బుక్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చివరి రోజు ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ బుక్స్ అందజేసి, బూడిద రామ్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి ఇంటర్ చాలా జాగ్రత్తగా చదివి మీ తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు మీ గ్రామానికి ఈ సమాజానికి మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని, ఉన్నతమైన ఉద్యోగం, వ్యాపారం, నిజాయితీతో చేసి మీ తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు తులేకలాన్ మాజీ సర్పంచ్ చిలుకల యాదగిరి, ఉప్పరిగూడ మాజీ ఉపసర్పంచ్ బూడిద నర్సింహారెడ్డి, చెరుకూరి రవీందర్, మడుపుగోపాల్, పున్నమి రాము, సద్దాం,ఎంపల్ల ఉపేందర్ రెడ్డి, సామల శ్రీనివాస్ రెడ్డి, మంగ ఐలేష్, ఓరుగంటి రాములుగౌడ్, గుడ్డేటి శేఖర్ యాదవ్, సాయి గౌడ్, బత్తుల వెంకటేష్, వట్టిపల్లి రాంరెడ్డి, మంత్రి శ్రీనివాస్, శ్రావణ్, మడుపు వివేక్, విక్రమ్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి (22 నవంబర్ 2025):** సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం వివిధ గ్రామాలలో శుక్రవారం రోజు జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్ రెడ్డి పర్యటించారు. కొమురవెల్లి మండలంలో మొదటగా కొండపోచమ్మ దేవాలయంను దర్శించుకొని ముడుపు విప్పి ప్రత్యేక పూజలు చేసి కొమురవెల్లి మండల పర్యటనకు బయలుదేరి పోసాన్ పల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలోని పలు సమస్యలపై గ్రామ ప్రజలు, నాయకులతో పార్టీ బలోపేతం, గ్రామస్థాయి సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి చర్చించారు. తపాస్పల్లీ గ్రామంలో కొంత మంది కాంగ్రెస్ కార్యకర్తలు తమకు ఉన్న సమస్యను బిఆర్ఎస్ ఎమ్మెల్యే కి వివరించగా తక్షణం సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే.గురువన్నపేట, పోసన్‌పల్లి గ్రామాలకు చెందిన బచ్చల స్వామి, పుల్ల చిన్న ఐలయ్య, కడమంచి జనార్ధన్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకున్న జనగామ పల్లా రాజేశ్వర్ రెడ్డి వారి నివాసాలకు వెళ్లి, వారి చిత్రపటాలకు పూలు చల్లి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ఇచ్చారు. వారి కుటుంబాలకు అన్ని రకాల సహాయం అందిస్తామని తెలియజేశారు.తపాస్ పల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై నాయకులతో చర్చించడం జరిగింది అలాగే ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించడం జరిగింది. ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అయినాపూర్ గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించి, పరిష్కార మార్గాలపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యలపై మాట్లాడడం జరిగింది అలాగే గ్రామ ప్రజలు అందించిన వినతులను స్వీకరించారు. ఈ గ్రామానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు అందించడం జరిగింది. ముఖ్యంగా గ్రామ సమస్యలపై కూడా నాయకులతో చర్చించడం జరిగింది. అదేవిధంగా అయినాపూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొమురవెల్లి మండలం లోని రసూలాబాద్ గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొని గ్రామంలోని పలు సమస్యలపై గ్రామ ప్రజలు, నాయకులతో చర్చించడం జరిగింది.కొమురవెల్లి మాడల్ హెడ్క్వార్టర్స్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, పార్టీ నాయకులతో గ్రామంలోని పలు సమస్యలపై ఆరా తీశారు. అదేవిధంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన యువకులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలపై, గ్రామ అభివృద్ధిపై నాయకులతో, స్థానికులతో చర్చించడం జరిగింది.కొమురవెల్లి మండలంలోని రాంసాగర్ గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని గ్రామంలోని పలు సమస్యలపై గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించి, పరిష్కార మార్గాలపై సూచనలు అందించారు.కొమురవెల్లి మండలంలోని గౌరై పల్లి గ్రామంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## యాతిరాజారావు పార్కులో సరైన వసతులు కల్పించాలి...

మన సాక్షి గొంతుక /తొర్రూరు నవంబర్ 21.యతి రాజారావు పార్క్ ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ కు ఇవ్వడం జరిగింది. యతి రాజారావు పార్కులోని జిమ్ లో కొన్ని పరికరాలు, టాయిలెట్స్ పూర్తిగా శిథిలవస్థలో ఉన్నాయి, వాటిని తొందరగా రిపేర్ చేయించి వాకర్స్ కు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరారు. అనంతరం కమిషనర్ ను వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి విషయంపై స్పందించిన కమిషనర్ సమస్యల పరిష్కారానికి త్వరలోనే కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి రవీందర్, కార్యదర్శి ఎక్కడి నాగిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెరుమండ్ల రవి గౌడ్, కావటి మంగమ్మ, సలహాదారులు బోడ బాలాజీ,రాయిశెట్టి వెంకన్న, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, సోమ రాములు, మోడ సోమనర్సయ్య, తాళ్లపల్లి బిక్షపతి, నరేడ్ల రాము, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రులతో,. యం ఎల్ ఏ, రాగమయి దయానంద్.

సత్తుపల్లి నవంబర్ 21 ప్రజా గొంతుకు న్యూస్ :రాంబాబు. హైదరాబాద్, మినిస్టర్ క్వాటర్స్తెలంగాణ రాష్ట్రం మంత్రులను మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమై తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఉన్నటువంటి బస్టాండ్ల అభివృద్ధి చేయాలని వాటికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని 1 కోటు 90 లక్షల రూపాయలపనులకిమంత్రి,వద్దఎమ్మెల్యేరాగమయిదయానంద్.ప్రతిపాదన పెట్టడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి, సాంక్షన్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని,కలుసుకొని రైతుల సమస్యల పైన మరియు పత్తి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో, చర్చించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరినీ, కలుసుకొని, నియోజకవర్గం లోని ఉన్నటువంటి యూ. పి. ఎస్. మండల పరిషత్ పాఠశాలకు క్రీడాలకి కావలిసిన ఎక్విప్మెంట్ సుమారు కోటి 20 లక్షలు రూపాయలు విలువ చేసే ఎస్టిమేషన్ ప్రతిపాదన పెట్టడం జరిగింది. సానుకూల స్పందించిన మంత్రి. సాంక్షన్ చేస్తాను అని హామీ ఇవ్వటం జరిగింది.

## రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొని వాహనదారులకు తీవ్ర గాయాలు





మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల పరిధిలో రావినూతల గ్రామంలో రెండు రెండు ఎదురెదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాలు ప్రమాదవశాత్తు ఢీకొనగా ఇద్దరు ద్విచక్ర వాహనదారులు గాయాల పాలయ్యారు.మాటూరు కి చెందిన కంచపోగు మనోజ్(25) ఖమ్మం నుండి ఇంటికి వెళుతుండగా రావినూతల సమీపంలో పెద్దబిరవల్లి నుండి ఎదురుగా వస్తున్న వాహనం పై రావినూతులకు చెందిన మిరియాల మధు (28) వాహనముకు ప్రమాదవశాత్తు ఢీకొని ఇద్దరు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి.108 సిబ్బంది కోట భానుసహాన్ మిడిదొడ్డి మిథున్ చక్రవర్తి తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్య సేవలు కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ





తిరుమలాయపాలెం నవంబర్21 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండలం లోని సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. గర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు, రొటీన్ హెల్త్ చెకప్స్, ల్యాబ్ నిర్వహణ, గ్రామాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సదుపాయాలపై వివరణాత్మక సమాచారాన్ని సేకరించారు.అలాగే పి.ఎచ్. సి ఫార్మసీని ప్రత్యేకంగా పరిశీలించి, ఏ మందులు అందుబాటులో ఉన్నాయో, ఏవి కొరతలో ఉన్నాయో, రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారో స్వయంగా చెక్ చేశారు.మెడికల్ అధికారి డాక్టర్ బోడ వసుంధర నుంచి సేవల అమలు, స్టాక్ వివరాలు, వైద్య సిబ్బంది హాజరు వంటి అంశాలపై నివేదిక తీసుకున్నారు.ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ పి.హెచ్. సి లో డెలివరీలు చేస్తూ,అలాగే ప్రతి ఒక్క హైరిస్క్ కేసును తప్పనిసరిగా తిరుమలాయపాలెం పి. ఎచ్. సి.కి రిఫర్ చేయాలని హెచ్చరించారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తిరుమలాయపాలెం పి. ఎచ్. సి లో గైనకాలజిస్ట్తో పాటు అన్ని అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయంటూ వెల్లడించారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారిణి బోడ వసుంధర వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు



## రోడ్డుకు మరమ్మత్తులు చేయించినబిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్య రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్పల్లి మండల పరిధిలోని టంగటూరు గ్రామం నుండి మోకిల వెళ్లే రహదారి గుంతల మయంగా మారిపోయింది. దీంతో ఆ రోడ్డు వెంట వెళ్లే విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు, మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాణిక్య రెడ్డి వెంటనే స్పందించారు. శుక్రవారం గుంతలు పడ్డ రోడ్డుపై మొరం పోయించి, జెసిబి సహాయంతో చదును చేయించారు. రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన మాణిక్య రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, రాజు, కృష్ణ, జనార్దన్ తదితరులు ఉన్నారు.

## ఇరుకు గదుల్లో వైద్య సేవలు



మన సాక్షి గొంతుక న్యూస్ మధిర ప్రతినిధి మంద అశోక్మధిర మండలం దెందుకూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యల సుడిగుండంలో కొట్టిమిట్టాడుతుంది.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రధానమైన లక్ష్యంతో 2018లో దెందుకూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.దాదాపు ఏడు సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సొంత భవనం లేదు. ఒకవేళ అద్దెకు తీసుకుందామానుకున్నా గ్రామీణ ప్రాంతం కావడంతో అన్ని వస్తువుల కూడిన భవనం లభించడం లేదు. దీంతో వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు చేసేదేమీ లేక గతంలో దెందుకూరు గ్రామంలో రెండు గదులతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో పీహెచ్సీ ని ఏర్పాటు చేసి రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు.ఉప కేంద్రంలో ఉన్న రెండు ఇరుకు ఉన్నాయి.వాటిలో ఒక గదిలో డాక్టరు వైద్య సేవలు అందిస్తుండగా మరో గదిని రోగులకు ప్రథమ చికిత్స చేసేందుకు ఉపయోగిస్తున్నారు.కాన్పులు కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలు ఆసుపత్రిలో సరైన వసతి లేక అనేక అవస్థలు పడుతూ వైద్య సేవలు పొందుతున్నారు.నార్మల్ డెలివరీ చేయాలంటే డాక్టర్లు కూడా అనేక అవస్థలు పడుతున్నారు.ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ లేకపోవడంతో డాక్టర్ గదిలోని అప్పటికప్పుడు బెడ్ ఏర్పాటు చేసి కాన్పులు చేస్తున్నారు. దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రతిరోజు 80 నుండి 100 వరకు రోగులు వస్తున్నారు.వారిలో ఎవరికైనా సీరియస్ గా ఉండి ఇన్ పేషెంట్లుగా ఉంచుకొని వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రిలో ఎటువంటి వసతులు లేవు.దీంతో వైద్యులు సీరియస్ కేసులను పది కిలోమీటర్ల దూరంలో ఉన్న మధిర ప్రభుత్వ ఆసుపత్రికి పంపిస్తున్నారు.

## అభయహస్తం హామీలు వెంటనే అమలు పరచాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి కొండల్ తిరుమలగిరి సాగర్ మండలం నాగార్జున సాగర్ నియోజకవర్గ కేంద్రం హాలియా లో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిడిగం నాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముదిరాజులకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో అభయహస్తం పేరు మీద ఇచ్చిన హామీలైన జీవోనెంబర్ 15 నెం.2009 ను పునరుద్ధరించి తక్షణమే బీసీ.డి నుంచి బీసీ. ఎ లోకి మార్చాలని, ముదిరాజ్ కార్పొరేషన్ కి 1000 కోట్ల రూపాయలను కేటాయించాలి అని అన్నారు. మత్స్య కోపరేటివ్ ఫెడరేషన్ కి వెంటనే ఎలక్షన్లు జరిపించాలని,బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎలక్షన్లలో అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. పై డిమాండ్ల సాధనలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి వైస్ చైర్మన్ డా. బండ ప్రకాష్ ముదిరాజ్ నాయకత్వంలో హక్కుల సాధనకై ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 11 సంవత్సరాలుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావం తర్వాత మత్స్యకారులు మరియు ముదిరాజుల సంక్షేమ%శీ% కోసం అనేకమైన సంస్కరణలు సంక్షేమ పథకాలు ఉపాధి కల్పన విద్య ఉద్యోగాల సాధన దిశగా గత ప్రభుత్వంలో ఒప్పించి సంక్షేమ పథకాల అమలు అయ్యే విధంగా పోరాటం చేసిందని ఈ సందర్భంగా కార్యక్రమాలని రూపకల్పన చేసిన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ ముదిరాజ్ కృషి పట్టుదల మరవలేదని ఆయన నాయకత్వంలో ఇంకెన్నో జాతి అభివృద్ధి కోసం మనమంతా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమం లొ నియోజకవర్గ అధ్యక్షులు నాశ బోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్ హాలియా పట్టణ అధ్యక్షులు పుట్ట దుర్గారావు ముదిరాజ్ అనుముల మండల అధ్యక్షులు ఎలకాని వెంకటేశ్వర్లు ముదిరాజ్ మహాసభ సీనియర్ నాయకులు తూటిపల్లి లక్ష్మణా ముదిరాజ్ తుటిపల్లి ఏడుకొండలు ముదిరాజ్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు దుగ్యాల రాముల ముదిరాజ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి శ్రీను ముదిరాజ్ నాయకులు పెరుమల భద్రయ్య ముదిరాజ్ దేవన బోయిన రాజేష్ ముదిరాజ్ పుట్ట శీను ముదిరాజ్ తుటి పెల్లి సైదులు ముదిరాజ్ సాయి ముదిరాజ్ వంశీ ముదిరాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు పిట్టల నరసింహ ముదిరాజ్ పెద్దగూడెం సొసైటీ చైర్మన్ మర్రి బాలయ్య ముదిరాజ్ పెద్దగూడెం మాజీ సర్పంచ్ సలహాదారు దయ్యాల పవన్ ముదిరాజ్ వాకిటి రామకృష్ణ ముదిరాజ్ నాశనబోయిన శీను ముదిరాజ్ మర్రి చెన్నయ్య ముదిరాజ్ శివ ముదిరాజ్ దుర్గయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా...



తిరుమలాయపాలెం, నవంబర్ 21 //మన సాక్షి గొంతుక న్యూస్//అనుమతి పేరుతో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కాకరవాయి, ముజాహిద్ పురం, సోలిపురం,పడమటి తండా, రాకాసి తండా, ప్రాంతాలనుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాతో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ఆకేరు,పాలేరు సహా అనుమతి లేని వాగుల నుంచి దర్జాగా ఇసుక తోడేస్తున్నా అడిగేవారు లేకపోవడంతో అడ్డూ అదుపు లేకుండా జోరుగా దందా నడుస్తోంది. నిబంధనలకు పాతరేసి వాగులను లూటీ చేస్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు నామమాత్రపు కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ అవసరాల కోసమంటూ మాయమాటలు చెబుతూ తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరుపై కూపన్లు తీసుకొస్తూ,నిర్మాణాలు ఒకచోట జరుగుతుంటే ఇసుక విక్రయాలు మరొక చోట జరుగుతున్నాయి. కాకరవాయి గ్రామంలో గత వారం రోజుల నుండి సుమారు 25 ట్రాక్టర్లతో పట్టపగలే వందల సంఖ్యలో కమర్షియల్ నిర్మాణాలకు ఇసుక తరలిపోతున్నది. అయితే ట్రిప్పు లెక్కన రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ట్రాక్టర్ల యజమానులే బహిరంగంగా చెబుతుండడం దోపిడీ తీరుకు అడ్డు పడుతుండగా, అధికారుల వైఖరితో సర్కారు ఆదాయానికి గండి పడుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక దోపిడిని అరికట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# గ్రామ అభివృద్ధిలో భాగంగా



మనస్సాక్షి గొంతుక న్యూస్ /లింగాల గణపురం మండలం /తెలంగాణ స్టేట్‌బ్యూరో చీఫ్ పెల్లి మెల్లి సురేష్ ..లింగాల గణపురం మండలం చీటూరు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల గతంలో శిథిలమైన భవనాన్ని కూల్చివెయ్యగా ఏర్పడిన భవన వ్యర్థాలను తొలగించుటకు అదే గ్రామానికి చెందిన యువకుడు చిలుపురం రవి ముందుకు వచ్చి డోజర్ ట్రాక్టర్లను ఏర్పాటు చేసి సుమారు 25 ట్రాక్టర్ల శిథిల భవన వ్యర్థాలను పాఠశాల ఆవరణము నుంచి తొలగించడం జరిగింది. వ్యయ ప్రయాసాలకు ఓర్చి శ్రమించిన చిలుపురం రవి మరియు వారికి సహకరించిన గ్రామస్తులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జి.మంజుల మరియు ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు చిలుపురం రవిని అభినందించారు.

# మహాపడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం: మినీ ఫంక్షన్ హాల్ ను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ నగర్లో బ్రహ్మశ్రీ బివి రమణ గురుస్వామి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ ఈగల రాములు గురుస్వామి నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో భక్తి భావంతో కఠినమైన అయ్యప్పస్వామి మాల ధరించి దీక్షలు చేపట్టడం, అందులో భాగంగా ఈగల రాములు గురుస్వామి 18 వసారి మాల ధరించి మహా పడిపూజ ఇంత పెద్ద ఎత్తున చేపట్టడం నిజంగా సంతోషించదగ్గ విషయమన్నారు. అంబేద్కర్ నగర్ లో అసంపూర్తిగా ఉన్న మినీ ఫంక్షన్ హాల్ ను ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేస్తానని, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంబళ్లపల్లి గుర్నాథ్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వైస్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు,బర్ల మంగా జగదీశ్వర్ యాదవ్, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి కొత్తకుర్మ శివ కుమార్, మాజీ కౌన్సిలర్లు భర్తాకి జగన్,ఆకుల యాదగిరి పలువురు అయ్యప్ప గురు స్వాములు నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## రామగుండం ఏఎస్ఐ ఆసుపత్రి స్థల పరిశీలనకు వచ్చిన

# పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

మన సాక్షి గొంతుక గోదావరిఖనిఎంపీ పర్యటనకు ఎలాంటి ఏర్పాట్లు చేయని అధికారులుఅధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ వంశీకృష్ణసెల్ ఫోన్ లైట్ల వెలుతురులో స్థల పరిశీలన చేసిన ఎంపీ గత సంవత్సరకాలం నుండి ఎంపీ వంశీకృష్ణ కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సూక్ మాండవీయ తో జరిపిన చర్చల ఫలితాలు కేంద్ర ప్రభుత్వం ఆస్పత్రి నిర్మాణానికి స్థలాన్ని కేటాయించిందిఈ క్రమంలో ఆసుపత్రి నిర్మాణ స్థలాన్ని పరిశీలించేందుకు ఎంపీ వంశీకృష్ణ వచ్చారుఅయితే అధికారులు ఆసుపత్రి స్థలంలో ఎలాంటి ఏర్పాటు చేయలేదు దీంతో అధికారుల తీరుపై ఎంపీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు ఎంపీనీ అధికారులు అవమానపరిచారని ఆరోపిస్తూ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారుమున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ తో పాటు, ఈఎస్ఐ అధికారుల కు వ్యతిరేకంగా నినాదాలు చేసిన కార్యకర్తలు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కార్మికుల సౌకర్యం ఆసుపత్రిని తీసుకువస్తానని తెలిపిన వంశీకృష్ణ



# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కండి....

తిరుమలాయపాలెం నవంబర్ 21 //మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుబ్లేడు నందు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన (రైన్ వాటర్ హార్వెస్టింగ్ పిట్) వర్షపు నీటిని నిలువ చేసుకొని ఇంకుడు గుంటలు మరియు ఔషధ మొక్కల గార్డెను మరియు తడి చెత్త పొడి చెత్తను వేరు చేసేటువంటి విధానముగల యూనిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులతో యంగ్ ఎర్త్ లీడర్స్ తో ప్రతిజ్ఞ చేయించిన అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ఆయా బాధ్యతను స్వీకరించే యంగ్ ఎర్త్ లీడర్స్కు బ్యాడ్జి అందించి అభినందించారునో ప్లాస్టిక్-ప్లాస్టిక్ వద్దు అనేది మననుంచే మొదలు కావాలని ఈ పాఠశాల నుంచి విద్యార్థి ఎక్కడికి ఏ షాప్ కు బజారుకు వెళ్లిన చేతి సంచితో మాత్రమే వెళ్లాలని ఎక్కడా ఒక ప్లాస్టిక్ కవర్ ని కూడా నేను తీసుకోను అనే విధంగా గ్రామంలో అందర్నీ చైతన్యవంతులను చేయాలని కోరారు అనంతరం పిల్లల ప్రతిజ్ఞకు ముచ్చటపడిన జిల్లా విద్యాశాఖ అధికారి ఈ పాఠశాలలో ఉన్న అందరు విద్యార్థులకు అంటే 120 మంది పిల్లలకు తమ సొంత ఖర్చులతో స్టీల్ వాటర్ బాటిల్స్ ని కొనిపెడతారని హామీ ఇచ్చారు అదేవిధంగా విద్యార్థులందరికీ క్లాత్ గుడ్డ సంచులను కొనివాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు గారిని సూచించారుఅదేవిధంగా విద్యార్థులందరికీ క్లాత్ గుడ్డ సంచులను కొని ఇవ్వాల్సిందిగా ప్రధానోపాధ్యాయులు గారిని సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి యంగ్ ఎర్త్ లీడర్స్ నిర్వాహకులు యానాల వెంకటరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు





## చేగుంట మండల కేంద్రంలో ఉమ్మడి మెదక్ జిల్లా

# వాలీబాల్ ఎంపికలు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు నవంబర్ 21 మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 18 వాలీబాల్ ఎంపికలో 80 మంది బాలికలు 150 బాలురు వరకు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా వాలీబాల్ ప్రధాన కార్యదర్శి రవీందర్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ అల్లి నరేష్ జి సంజీవ్ మహి మహేందర్ కరుణ ఇర్ఫాన్ డాక్టర్ సుందర్ సింగ్ ప్రభాకర్ పాల్గొన్నారు.
ఎంపికైన క్రీడాకారులు ఈనెల 29 నుండి వచ్చేనెల రెండవ తారీకు వరకు రాజన్న సిరిసిల్ల రాజన్న స్టేడియం గ్రౌండ్లో నిర్వహించబడతాయని అయిత పరంజ్యోతి తెలిపారు..



# బి. ఆర్. ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి ఉపకారం ...

**మన సాక్షి గొంతుక గోదావరిఖని**గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.బి. ఆర్. ఎస్. పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల హరీష్ రెడ్డి, రామగుండం నియోజకవర్గంలో బి. ఆర్. ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా, తోడుగా ఉంటు పార్టీ శ్రేణులకు ధైర్యంగా నిలుస్తున్నాడు. సంవత్సరం క్రితం మృతి చెందిన బి. ఆర్. ఎస్. పార్టీ కార్యకర్త బండారి సంతోష్ కుటుంబం ని పరామర్శించి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. సంవత్సరికాని కి హాజరైన హరీష్ రెడ్డి భాధిత కుటుంబంనికి ఓదార్పు ఇచ్చి భాధిత కుటుంబం లోని ఆడ బిడ్డల చదువుల నిమిత్తం అక్షరాల యాభై వేయిల రూపాయలను ఆయన ఫౌండేషన్ ద్వారా అందజేసి, బాధిత కుటుంబం కు ఆసరా గా నిలిచాడు. ప్రతి యేటా ఆడ బిడ్డల చదువులకు సహాయం చేస్తానని హామీ ఇచ్చాడు. అలాగే రామగుండం నియోజకవర్గ ప్రజలకు ఎల్లా వేళల ఏ ఆపద వచ్చిన తోడు ఉంట్టానని చెప్పారు. ఈ కార్యక్రమం లో బి. ఆర్. ఎస్. పార్టీ శ్రేణులు,మాజీ కార్పొరేటర్ అయిత శివకుమార్ రెడ్డి,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు...